

సునీల్ గవాస్కర్ పుట్టినప్పుడు పొరపాటున పిల్లలు మారిపోయారు. సునీల్ మేనమామ సమయానికా పొరపాటును గుర్తించి వుండకపోతే ఈనాటి గవాస్కర్ ఒక జాలరి యింట్లో చేపలు పడుతూండేవాడేమో!

రామనాథన్ కృష్ణన్ తన కొడుకు రమేష్‌చేత అయిదవ ఏటనే టెన్నిస్ రాకెట్ పట్టించాడు. నంబియార్ సరైన సమయంలో పీటీ ఉషను కనుగొని శిక్షణిచ్చాడు.

ఇలాంటివి మన దేశంలో అరుదు. పాశ్చాత్య దేశాల్లో తరచు. అందుకే అక్కడ మంచి ఆటగాళ్ళు తరచుగా పుడుతుంటే మన దేశంలో అరుదవుతున్నారు.

క్రీడా రంగంలోనైనా, కళా రంగంలోనైనా సమర్థులను సమాజం వేటాడి పట్టాలి.

గౌతమబుద్ధుడు, మహాత్ముడు మన సమాజంలోనే పుట్టి దురాచారాలను ఖండించారు. రాజా రామమోహనరాయ్, కందుకూరి వీరేశలింగం వంటి వారు మన సమాజానికి వరపుత్రులై తమ జీవితాలను మూఢాచారాలను నిర్మూలించడానికి అంకితం చేశారు. కానీ సమాజంలో మంచి మార్పు తాత్కాలికమే అవుతోంది. మహాత్ములు, వర పుత్రులు సమాజానికి శాశ్వతంగా అవసరం. కానీ వారు అరుదుగా పుడుతున్నారు.

# వేటగాళ్ళకు వేటగాళ్ళు

## భారతి, రామలక్ష్మి




అందుక్కారణం తెలుసుకోవాలంటే కంటికి కనిపించిన ఏ ఇంట్లోనైనా, ఏ సమయంలోనైనా అడుగు పెట్టవచ్చు.

అదుగో... అది అనసూయ ఇల్లు......

అనసూయ భర్త గిరిధర్ స్థలం కొనడానికి డబ్బు కావాలి. అతడి మామగార్ని కట్నం బాకీ గురించి నొక్కించమన్నాడు గిరిధర్ తండ్రి.

అనసూయ తండ్రి బడి పంతులు. అనసూయ పెళ్ళికి ముందు వాళ్ళింట్లో దొంగలు పడ్డారు. డబ్బు, నగలు పోయాయి. ఈ దెబ్బ ఆయన తట్టుకోలేనిది. ఎలాగో పెళ్ళి జరిగిందనిపించాడు కట్నం డబ్బు బాకీ పెట్టి! అనసూయ కంటె రెండేళ్ళ చిన్నదైన రెండో కూతురు పెళ్ళికాయన ఇల్లు తాకట్టు పెట్టి అప్పు తెచ్చాడు. ఆయన కొడుకులిద్దరింకా చదువు కుంటున్నారు. అనసూయ ఒకసారీ, ఆమె చెల్లెలు రెండుసార్లూ పురుళ్ళకు పుట్టింటికి వెళ్ళారు. ఈ విధంగా అప్పుల మీద అప్పులు పెరుగుతూంటే ఇటీవలే ఆయన రిటైరయ్యాడు. ఆయన డబ్బెక్కణ్ణించి తెస్తాడు?

"మీ నాన్నకు డబ్బిబ్బంది లెందుకో నాకర్థం కాదు. మన పెళ్ళయి పదేళ్ళయింది. ఇన్నేళ్ళలో ఒక్కసారి కూడా ముచ్చటపడి అల్లుడికి కనీసం వాచీ కూడా కొనిపెట్టలేదు. ఇప్పుడైనా నేను కలర్ టీవి అడిగినా, స్కూటర్ తెమ్మన్నానా? ఇవ్వాల్సిన కట్నం బాకీ అడుగుతున్నాను. అదీ అవసరం వచ్చింది కాబట్టి! అదీ పదేళ్ళ తర్వాత!, సహనానికైనా అదుపుంటుంది కదా!" అంటాడు గిరిధర్.

ఈ సంభాషణలో కట్నం అన్న పదం ఎనిమిదేళ్ళ అనసూయ కొడుకు రమేష్‌ని మొదటిసారిగా ప్రత్యేకంగా ఆకర్షించింది. వాడు నాల్గవ తరగతి చదువుతున్నాడు. కట్నమంటే సరిగ్గా అర్థం కాక తల్లి దండ్రులనా విషయమై అడిగి తిట్లు తిన్నాడు. తాతగారినడుగుదామంటే ఆయన ఖాళీగా దొరకలేదు.

అందుకని వాడు స్కూల్లో తన స్నేహితుడు రాజుని "కట్నమంటే తెలుసునా?" అనడిగాడు. అంతే! వాడు రెచ్చిపోయి "కట్నమొక దురాచారం. పిశాచంలా సమాజాన్ని పీడిస్తోంది. ఏ మగాడు మామగారిని కట్నం అడుగుతాడో వాడు రాక్షసుడు" అన్నాడు.

రాజుకు కట్నం గురించి తెలుసునని రమేష్ కర్థమయింది. కానీ వాడు తన తండ్రిని రాక్షసుడంటాడని భయపడి ఇంక వివరాలడగలేదు రమేష్!

* * *

మర్నాడు రమేష్ స్కూల్నించి వెనక్కి వచ్చేశాడు. గిరిధర్ తండ్రి రావుగారు మనుమణ్ణి చూసి ఆశ్చర్యపడి "ఏమయిందిరా?" అన్నాడు.

"తాతయ్యా! నా స్నేహితుడు రాజు తెలుసు గదా నీకు... వాడి అక్క గిరిజను నేనూ అక్కా అని పిలుస్తాను. దానికి పెళ్ళయింది. కట్నం విషయంలో గొడవొచ్చి నిన్నరాత్రి గిరిజను మొగుడూ, అత్తగారూ కలిసి కిరసనాయిలు మీద పోసి అంటించి చంపేశారుట. అందుకని కాలేజీ అమ్మాయిలు, మహిళా మండలి వాళ్ళు సమ్మె చేస్తున్నారు. ఈ రోజు ఊళ్ళో స్కూళ్ళు, కాలేజీలు అన్నీ బంద్!" అన్నాడు రమేష్.

"ఏందు ప్రాణాలకు నిప్పంటిస్తారా? కిరాతకులు..." అన్నాడు రావుగారు.

రమేష్ వెంటనే "అసలు కట్నమంటే ఏమిటి తాతయ్యా?" అన్నాడు.

"కట్నమంటే సమాజాన్ని పట్టి పీడిస్తున్న పిశాచం. పెళ్ళయినప్పుడు ఆడపిల్ల తల్లిదండ్రులు మగ పిల్లాడి తల్లి దండ్రులకు బహుమతిగా ఇచ్చే డబ్బు, నగలు, ఇతర వస్తువుల్నీ కట్నం అంటారు. ఒకానొకప్పుడు దేశంలో అందరికీ బాగా డబ్బున్నప్పుడు ప్రారంభమైన ఈ ఆచారం ఇప్పుడు డబ్బులేక ప్రజలిబ్బంది పడుతున్నా పోవడం లేదు" అన్నాడు రావుగారు నిట్టూర్పుతూ.

"మరి మగపిల్లాడి తల్లి దండ్రులు ఆడపిల్ల తల్లి దండ్రులకు బహుమతులివ్వరా?"

"ఇవ్వరు!"

"ఎందుకని!"

"జవాబు సులభమేననుకున్నాడు రావుగారు . కానీ ప్రశ్నల పరంపర వస్తే ఎక్కడో ఒకచోట ఆడది మగాడి కంటె తక్కువని చెప్పాలి. మాతృదేవోభవ అని తండ్రి కంటే, గురువు కంటే ముందుగా పూజించబడాల్సిన ఆడది మగాడి కంటే తక్కువని చిన్న పిల్లాడికెలా చెప్పడం? అందుకని "ఇవన్నీ నీ కిప్పుడర్థమయ్యేవి కావు. వెళ్ళి బట్టలు మార్చుకుని ఏమైనా ఆడుకో!" అన్నాడు రావుగారు.

"తాతయ్యా! నాన్న అమ్మను కట్నం కోసం

## మీకు తెలుసా?

1) ప్రముఖ ఫ్లూట్ వాయిద్యకారుడు హరిప్రసాద్ చౌరాసియా పన్నాలాల్ ఘోష్ అల్లుడు

2) 'తంబురా'కి నాలుగు తంత్రులుంటాయి.

3) పండిట్ రామ్ నారాయణ్ 'సరంగి' వాయిస్తారు. ఆయన కుమారుడు బ్రిజ్ నారాయణ్ 'సరోద్' వాయిస్తారు.

4) పండిట్ జస్‌రాజ్ నటి సులక్షణా పండిట్ పినతండ్రి.




Manor & Simple - 4




Manor & Simple-1

## గృహిణులకు చిట్కాలు:

(1) కాలీఫ్లవర్ వండిన తరువాత తెల్లగా వుండాలంటే ఉడికేటప్పుడు కొన్ని పాలు పోస్తే సరి.

(2) ఉల్లిపాయలు సగభాగమే అవసరమైనట్లయితే మిగతా సగానికి తరిగిన వైపు వెన్నరాసి వుంచితే రెండు లేదా 3 రోజులు తాజాగా వుంటాయి.

(3) కూరలో ఉప్పు ఎక్కువైతే దాంట్లో పాంపై పెరుకున్న మీగడ రెండు స్పూనులు వేస్తే చాలు.

(4) వేడి వాతావరణంలో పాలు పాడవకుండా వుండాలంటే చిటికెడు సోడా, కొద్ది ఉప్పు వేసిన నీళ్ళ పాత్రలో పాల గిన్నెను ఉంచవలెను.

(5) వాడే ముందు ఉల్లిపాయలు కొద్దిసేపు ఫ్రిజ్‌లో వుంచితే తరిగేటప్పుడు కళ్ళనీళ్ళు రావు.

(6) పంచదార పాకాన్ని పట్టేటప్పుడు ముందుగా నీటిని వేడిచేసి, తరువాత పంచదార వేసినట్లయితే తొందరగా పంచదార కరుగుతుంది.

(7) ఆలుగడ్డలు మెత్తబడినట్లయితే అరగంటసేపు ఐస్ నీళ్ళలో వుంచితే గట్టిగా అవుతాయి.

(8) ఒక్కొక్కసారి తెల్లబట్టలు నీరుకావి రంగులోకి మారిపోతూ వుంటాయి. అలాంటప్పుడు తిరిగి తెలుపు రంగు రావడానికి కొద్ది కిరోసిన్ కలిపిన నీటిలో వాటిని గుంజితే చాలు.

(9) క్యారెట్‌ను ఫ్రిజ్‌లో వుంచే ముందు మొదళ్ళు కోసేయడం మంచిది. దీనివలన క్యారెట్ కుళ్ళిపోవడం వుండదు.

(10) పెరుగు గిన్నెను చల్లటినీరు గల మరో పెద్ద గిన్నెలో వుంచి దాని మీద తడిపిన చల్లటి బట్టను కప్పితే పెరుగు పులవదు.

— సోముల రాధ, విజయవాడ

వాళ్ళ నాన్నకు ఉత్తరం రాయమన్నాడు. అమ్మ ఏడుస్తోంది. ఆ తాతయ్య దగ్గర డబ్బు లేదట. అమ్మ డబ్బు తేలేకపోతే అమ్మను కూడా కిరసనాయిలు పోసి అంటించి చంపేస్తారా?"

రావుగారు చటుక్కున మనుమడి ముఖం లోకి చూశాడు. వాడి ముఖంలో భయం, దిగులు, ఆవేదన అన్నీ వున్నాయి.

"లేదు బాబూ!, నేనలాంటి కిరాతకుణ్ణి కాను. మీ అమ్మకే భయం లేదు. ఏదో మాట వరసకు తిట్టినా కోడలు మా యింటి మహాలక్ష్మి అనుకుంటాను..."

"అబద్ధం... అయితే వాళ్ళ నాన్నకు ఉత్తరం రాయక్కర్లేదని అమ్మకు చెప్పవేం?"

రావుగారిక్కోపం వచ్చింది "వెధవకానా, పెద్దా చిన్నా లేకుండా పోయింది నీకు. నువ్వింకా పెద్దయి ఏ కలెక్టరువో అవుతావని ఆశపడుతున్నాను. కానీ చిన్నప్పట్నించీ యిలానన్నే నిలదీస్తూ..." అని ఇంకా ఏదో అనాలనుకుని ఆవేశంలో నోట మాట రాక ఆగిపోయాడు.

"కలెక్టరంటే ఏమిటి తాతయ్యా?" అన్నాడు రమేష్ వెంటనే.

"కలెక్టరంటే జిల్లాకు అధికారి. జిల్లాలో నీతినీ, న్యాయాన్నీ, ధర్మాన్నీ నిలబెట్టాలి..."

"అయితే నేను కలెక్టరవగానే నిన్నూ, నాన్ననూ జైల్లో వేయిస్తాను" అన్నాడు రమేష్.

"ఛీ వెధవా ఏమిటా మాటలు?" అంది ఎక్కణ్ణించో వచ్చిన అనసూయ.

"తెలిసి తప్పు చేసేవాళ్ళని క్షమించకూడదని నువ్వే కదా చెప్పావు. కట్నం తీసుకోవడం తప్పని తెలిసీ ఆ తప్పు చేసే నీళ్ళను నేను కలెక్టర్నయ్యాక వదిలిపెట్టను"

"కట్నం తప్పని ఎలా తెలిసింది నీకు?" అన్నాడు రావుగారు.

"ఏమో, మొట్ట మొదటిసారిగా కట్నమంటే ఏమిటో తెలియగానే అది తప్పని తెలిసిపోయింది నాకు. కట్నం పుచ్చుకునే వాళ్ళను, కట్నం కోసం వేధించే వాళ్ళను వెతికి వేటాడి జైల్లో వేయించాలనిపిస్తోంది. కట్నం గురించేగా మా గిరిజక్క చచ్చి పోయింది.

...గిరిజక్క ఎంత బాగుంటుంది... ఎంత బాగా నవ్వుతుంది... ఎంత తియ్యగా మాట్లాడుతుంది... ఆ గిరిజక్క చచ్చిపోయింది." అంటూ ఏడ్పు మొదలెట్టాడు రమేష్.

రావుగారు, అనసూయ వాడిని ఓదార్చ సాగారు.

సమాజాన్ని పట్టి పీడించే ముఖ్య సమస్యల్లో ఒకటైన వరకట్నం గురించి మొదటి సారిగా తెలుసుకున్న ఓ లేత హృదయంలో తుఫాను చెలరేగుతోంది. ఆ తుఫానుకు ప్రోత్సాహం లభిస్తే వరకట్న సమస్యను సమూలంగా నాశనం చేయగలదు.

ఆ ఇంట్లో వరకట్నం తప్పని తెలిసిన రావు గారున్నారు. ఆయన మాట శిరసావహించే గిరిధర్ వున్నాడు. వరకట్న బాధితురాలు అనసూయ వుంది.

ఇలాంటి వారే ప్రతి ఇంట్లోనూ వుంటారు. లేత హృదయాలలో చెలరేగే తుఫానులను ప్రోత్సహించడానికే వ్యక్తులూ, ఆ వాతావరణమూ చాలు...

కానీ జరుగుతున్నదేమిటి?

సమాజంలో సమస్యల్ని కలెక్టరై వేటాడాలనుకుంటున్న రమేష్‌తో "బాబూ! కలెక్టరైతే నువ్వు నాలుగు మేడలు కట్టాలి. నాలుగు కార్లు కొనాలి. మనకు తరతరాలకు తరగని ఆస్తి సంపాదించాలి" అన్నాడు రావుగారు.

తాతగారి మాటలు రమేష్‌కి నచ్చలేదు. అందుకని వాడు తల్లి వైపు తిరిగి "అమ్మా నేనో కలెక్టర్నయితే ఏం చేయాలో నువ్వు చెప్పు!" అన్నాడు.

తండ్రి కట్నం గురించి ఉత్తరం వ్రాయమంటే తల్లి ఏడ్చిన ఏడుపు, గిరిజక్క, రాజు ఆవేశం రమేష్‌ని ఉద్రేకపరుస్తున్నాయి. స్వార్థం వదలి సమాజ సేవ కోసమే తాను కలెక్టరు కావాలని వాడి చిన్న బుర్రకు తెలుస్తోంది. తల్లి తన ఆలోచనలను ప్రోత్సహిస్తుందని వాడి ఆశ!

"బాబూ! మీ నాన్నగారికీ, తాతగారికీ కూడా నా వల్ల కట్నం మనసు తీరలేదు. నువ్వు కలెక్టరువైతే పెద్దింటి సంబంధాలు వెతుక్కుంటూ వస్తాయి. అడక్కుండానే సంతోషంగా లక్షలకు లక్షలు కట్నమివ్వగల అమ్మాయినే నువ్వు పెళ్ళి చేసుకోవచ్చు. అప్పుడు నాకెంతో గర్వంగా వుంటుంది. ... నువ్వు కలెక్టరువి కావాలి..." అంది అనసూయ.

సమాజంలో దురాచారాలను వేటాడాలనుకుంటున్న ఓ కొత్త వేటగాణ్ణి వేటాడి పట్టి తమ చేతుల్లో ఆటగాడిగా మార్చాలనుకుంటున్న వేటగాళ్ళలా వున్నారప్పుడు అనసూయ, రావు గారు!

మన దేశంలోని ప్రతి ఇంట్లోనూ ఈ విధంగా వేటగాళ్ళకు వేటగాళ్ళున్నారు. దురాచారాలు వర్ధిల్లవా మరి!